క్లుప్తంగా

విద్యార్థికి అభినందన



నారాయణపేట: రెడ్ 3కే రన్‌లో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి సాధించిన జిల్లాకు చెందిన కిరణ్ కుమార్‌ను కలెక్టర్ సిక్తా పట్నాయక్ అభినందించారు. గురువారం రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి సాధించిన కిరణ్ కుమార్‌ను జిల్లా సంక్షేమ అధికారి ఖలీల్ తీసుకెళ్లి కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన రెడ్ 3కే రన్‌లో జిల్లాలోని గూడూరుకు చెందిన కిరణ్‌కుమార్ రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించినట్లు కలెక్టర్‌కు వివరించారు. ఆ విద్యార్థిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, శాలువాతో సన్మానించారు.

చెరువు అలుగు పునర్నిర్మాణం చేయాలి

మండలంలోని కోటకొండ గ్రామ మల్లెల చెరువు అలుగు ఇటీవల కురిసిన వర్షాలతో పాక్షికంగా దెబ్బతిన్నదని వెంటనే పునర్నిర్మాణం చేయాలని ఆ గ్రామ రైతులు గురువారం కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కలిసి విన్నవించారు. కార్యక్రమంలో రైతులు గుండెగారి లక్ష్మప్ప, తీగలి రఘు, రాజు, ఎదురింటి నర్సింహ, రైతులు గ్రామయుకులు ఉన్నారు.

ఎస్‌ఐగా పవన్ కుమార్



నారాయణపేట: ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ నారాయణపేట విభాగానికి నూతన ఎస్‌ఐగా ఎం. పవన్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు కమ్యూనికేషన్ విభాగంలో పనిచేస్తున్న ఎస్‌ఐ నవీన్‌కుమార్ హైదరాబాద్ సైబర్ సెక్యూరిటీ విభాగానికి బదిలీ అయ్యారు. ఎస్పీ కార్యాలయంలో ఎస్‌ఐ పవన్‌కుమార్ ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

డీఎస్సీ అభ్యర్థులకు అన్నదానం



నారాయణపేట రూరల్: జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన డీఎస్సీ 2024 అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా తపస్ ఉపాధ్యాయ సంఘం అన్నదానం చేసింది. స్థానిక ఎస్సీ బాలుర వసతిగృహంలో వెరిఫికేషన్ ప్రక్రియలో పాల్గొన్న అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులకు భోజన సదుపాయం కల్పించి అభినందనలు పొందారు. ఈ మేరకు అక్కడే హెల్ప్‌డెస్క్ ఏర్పాటుచేసి వారికి అన్నిరకాల పత్రాలు, సామాగ్రి అందించారు. దీంతో కలెక్టర్ ఆర్‌జేడీ విజయలక్ష్మి సైతం హెల్ప్‌డెస్క్‌ను సందర్శించి అభినందించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గుంపుబాలరాజు, మల్లికార్జున్, కృష్ణారెడ్డి, నర్సింహ, కిశోర్, సీతారాములు, కుర్మయ్య పాల్గొన్నారు.

పథకాలను వినియోగించుకోవాలి



గండేడ్: పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని.. అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పగిడ్యాల్, బల్సుర్‌గొండ, పంచాంగల్ తండా, కొండాపూర్, మన్సూర్‌పల్లి, మన్సూర్‌పల్లి తండాల్లో మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దేవన్న, ఎంపీఈఓ నరేందర్‌రెడ్డి, నర్సింహారావు, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్, బాలయ్య, కృష్ణారెడ్డి, మన్నెపురెడ్డి పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

కోయిల్‌కొండ: పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీఓ కాళప్ప అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా ఉపాధి హామీ పనుల వివరాలను తెలుసుకున్నారు. ఏపీఓ నర్సయ్య తదితరులు ఉన్నారు.



నారాయణపేట శక్తిపీఠంలో



మక్తల్‌లో బాలత్రిపురాదేవిగా అమ్మవారు



బిజ్వార్‌లోని పూజలు చేస్తున్న ఆదిత్యపరాశ్రీ

నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



పెద్దచింతకుంటలో అమ్మవారికి పూజలు చేస్తున్న గ్రామస్తులు



నారాయణపేటలో అమ్మవారి విగ్రహ ఊరేగింపు

సాక్షి, నెట్‌వర్క్: నారాయణపేట జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో గురువారం దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ మేరకు.. ఆలయ కమిటీలు ప్రత్యేక వాహనాన్ని అలంకరించి, పట్టణ పురవీధుల గుండా మేళతాళాలు, కోలాటాలతో అమ్మవారి విగ్రహాలను శోభాయాత్రగా మండపాలకు తరలించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

● ఊట్కూరు మండలంలోని బిజ్వార్‌లో త్రిశక్తి పీఠంలో ఆదిత్యపరాశ్రీవారి ఆధ్వర్యంలో భవానిమాత విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గ్రామ పురవీధుల్లో భవాని మాత శోభయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో ఆదిత్యపరాశ్రీ, భరత్, లలిత, వెంకటేష్, శంకర్‌గౌడ్, మహేష్ గౌడ్, హరి పాల్గొన్నారు.

● నర్వ మండలంలోని పెద్దకడ్మూర్‌లో అమ్మవారి విగ్రహదాత కాంగ్రెస్ ఎన్‌ఆర్‌ఐ సెల్ రాష్ట్ర కమిటీ సభ్యులు పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డిలచే అర్చకులు ప్రవీణ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలోభక్తులు పాల్గొన్నారు.

● మక్తల్ పట్టణంలోని గురువారం కన్యాకపరమేశ్వరీ ఆలయంలో వాసవి మాత బాలత్రిపురసుందరి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే నల్లజానమ్మ, కన్యాకపరమేశ్వరీ ఆలయంలో ప్రత్యేక పూజలుచేసి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ వేంకటేశ్వర ఆలయంలో బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రత్యేకపూజలు చేశారు.

● కృష్ణా మండల కేంద్రంలో గురువారం దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేవి విగ్రహాన్ని గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం అంబాభవాని మండపంలో విగ్రహాన్ని ప్రతిష్ఠించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

● మరికల్ మండలంలోని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పెద్దచింతకుంటలో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామస్తులు పూజలు చేశారు.

● దామరగిద్దలోని ఆయా గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు ప్రారంభించారు. తొమ్మిరోజులపాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించనున్నారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

● ధన్వాడలోని స్థానిక రజక సంఘం, బీసీకాలనీలో గంగాదేవి ఆలయం, వీరభద్రేశ్వరస్వామి ఆలయం, దత్తాత్రేయ ఆలయంలోను అమ్మవారి విగ్రహాలను ఏర్పాటుచేసి బాల త్రిపుర సుందరిదేవిగా అలంకరణలో అమ్మవారిని అలంకరించి పూజలు చేశారు.

● మద్దూరులోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో మొదటిరోజు శైలపుత్రిగా అమ్మవారిని అలంకరించి అమ్మవారికి ప్రత్యేక పూజను పూజారి మధుసూదనాచారి ఆధ్వర్యంలో విజయ్‌కుమార్ దంపతులు నిర్వహించారు. సభ్యులు కృష్ణయ్య, రవికుమార్, శేఖర్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారి విగ్రహ ఊరేగింపు

కోస్గి పట్టణంలోని మున్నూర్ వీధిలో అమ్మవారి విగ్రహాన్ని భారీవాహనాల ర్యాలీ మధ్య ఊరేగింపుగా మండపం వరకు తరలించి ప్రతిష్ఠించారు. ఇదే క్రమంలో పట్టణంలోని చౌడేశ్వరీ మాతా ఆలయంలో ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరించి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో గురువారం అమ్మవారిని బాలత్రిపుర సుందరిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.



దామరగిద్దలో ..



కృష్ణాలో విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు



పెద్దకడ్మూర్‌లో



మక్తల్ ఆలయంలో కలశ పూజలు చేస్తున్న భక్తులు



కలశం ఊరేగింపుతో బాపూనగర్ మహిళలు

విధులు బహిష్కరించిన న్యాయవాదులు



కోర్టు గేటు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

నారాయణపేట: జిల్లా సివిల్ కోర్టు న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు.. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ మాట్లాడుతూ.. సిటీ సివిల్ కోర్టు న్యాయవాది ఖలీల్‌ను పోలీసులు దాడి చేసి గాయపర్చడం దారుణమన్నారు. దాడిని నిరసిస్తూ విధులు బహిష్కరించినట్లు వారు వివరించారు. దాడికి పాల్పడ్డ పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్టును అమలుచేయాలని వారు కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి చెన్నారెడ్డి, న్యాయవాదులు రఘువీర్ యాదవ్, నారాయణ, విజయ్ భాస్కర్, రాజవర్ధన్‌రెడ్డి, మహబూబ్ అలీ, సతీష్, ప్రవీణ్ నామాజీ, వినోద్ పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

నారాయణపేట: వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపొద్దని శిక్షణ ఎస్‌ఐ గాయత్రి వాహనదారులకు సూచించారు. గురువారం ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్‌తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానాతోపాటు జైలుశిక్ష విధించడం జరుగుతుందని, మద్యం సేవించిన కేసులు పునరావృతం అయితే వాహనాన్ని సీజ్ చేస్తారన్నారు. దాంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీల్లో పీహెచ్‌సీ ఆంజనేయులు, పోలీసులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



బ్రీత్ అనలైజర్‌తో తనిఖీ చేస్తున్న ట్రైయినీ ఎస్‌ఐ

దాడి కేసులో ముగ్గురిపై కేసు నమోదు

పాన్‌గల్: దాడి చేసిన సంఘటనపై గురువారం ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. ఎస్‌ఐ వివరాల ప్రకారం.. మండలంలోని జమ్మాపూర్‌కు చెందిన బోయిని రామకృష్ణకు, బోయిని సుగ్రీవుడు కుటుంబానికి బావి మోటార్ విషయంలో మనస్పార్థలు ఉన్నాయి. ఈ విషయం సామరస్యంగా మాట్లాడుకుందామని గురువారం ఉదయం ప్రభుత్వ పాఠశాల ముందు రోడ్డుపై ఇరు కుటుంబాల వారు చేరారు. మాట మాట పెరిగి వాగ్వాదానికి దారి తీసింది. దీంతో నల్లపోతుల భరత్, బోయిని సుకేందర్, బోయిని సుగ్రీవుడులు కలిసి బోయిని రామకృష్ణ అతని కుమారుడు నాగేష్‌పై దాడి చేశారు. ఈ సంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. దాడిచేసిన ముగ్గురిపై కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఉపవాసంతో దేవుడిని ప్రార్థిస్తే అద్భుతాలు

స్టేషన్ మహబూబ్‌నగర్: ఉపవాసంతో యదార్థంగా దేవుడిని ప్రార్థిస్తే, ఆయన అద్భుతం చేస్తాడని అంతర్జాతీయ ప్రసంగికుడు కేవీ పాల్ అన్నారు. రెమా వర్షిప్ సెంటర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జేజేఆర్ గార్డెన్‌లో పాస్టర్ బీఎస్ పరంజ్యోతి అధ్యక్షతన మూడు రోజులపాటు నిర్వహించనున్న ఉపవాస ప్రార్థన పండగలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా పాస్టర్ కేవీ పాల్ హాజరై శక్తివంతమైన దేవుడి వ్యాఖ్యాన్ని అందించారు. అందరూ విశ్వాసంతో రాణించేందుకు వారంలో ఒక్కరోజు ఉపవాసంతో దేవుడిని ప్రార్థించాలని సూచించారు. దేవుడి వ్యాఖ్యాన్ని ధ్యానిస్తూ.. ఆయనకు ఇష్టులుగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో ఎదురయ్యే పరిస్థితులతో ఒత్తిడికి లోనుకాకుండా దేవుడిపై భారం వేసి ధైర్యంతో ముందుకు సాగాలన్నారు. ఉపవాస ప్రార్థనల ప్రాముఖ్యతను తెలియజేసేందుకే మూడు రోజుల పాటు ప్రార్థన కార్యక్రమాలు నిర్వహిస్తున్న పాస్టర్ పరంజ్యోతిని ప్రత్యేకంగా అభినందించారు. బెంగళూరుకు చెందిన జోయల్ బాబు ప్రత్యేక ఆరాధన భక్తిగీతాలు ఆలపించారు. అనంతరం ప్రజల క్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు వేదాంతి, తిమోతి, చంద్రశేఖర్, సంఘ పెద్దలు దేవయ్య, శ్యాంసుందర్, భరత్, బల్‌రాం, లక్ష్మన్న, అనిల్ పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న పాస్టర్ కేవీ పాల్

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



ఊట్కూరు: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కళాబృందంచే బాల్యవివాహాలు, సైబర్‌నేరాలు, మహిళలపై వేధింపులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సత్యనారాయణ, బసవయ్య, ప్రమీళ, బాలరాజు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా విజయ్‌కుమార్



నారాయణపేట: నూతనంగా నియమితులైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్ శుక్రవారం స్థానిక శీలాగార్డెన్‌లో ప్రమాణస్వీకారోత్సవం ఉంటుందని మార్కెట్ యార్డు చైర్మన్ శివారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక సీవీఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి, వాకిటి శ్రీహరి, కొడంగల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రంథాలయం సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు, కౌన్సిలర్ సలీం, కోస్గి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బాల్‌రాజు, నాయకులు జలీల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వాహనాలు పోయేదెట్లా?

మాగనూర్: మండల కేంద్రంలోని నూతన రైల్వేస్టేషన్ సమీపంలోని కొత్తపల్లి రహదారిపై నిర్మించిన రైల్వే అండర్‌పాస్ వంతెనలో వర్షపు నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ప్రయాణికులు ఆందోళనం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు సంభవించకముందే సంబంధిత అధికారులు మేల్కొని వంతెన వద్ద మరమ్మతులు చేపట్టి ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.



డిజిటల్ కార్డు సర్వే ప్రారంభం

మక్తల్: కుటుంబ డిజిటల్ కార్డు సర్వేకు వార్డు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్ అన్నారు. గురువారం పట్టణంలోని 13వ వార్డులో శివాజీనగర్, బ్రహ్మణవాడ, చాకలిగేరి వీధుల్లో డిజిటల్ కార్డు సర్వేను ప్రారంభించారు. ఈ మేరకు.. వార్డులలో 1230మంది కుటుంబాలకు గురువారం నుంచి 7తేదీ వరకు కుటుంబ సర్వేను పూర్తిచేస్తామని ఆయన అన్నారు. కుటుంబ సర్వేకు వచ్చే అధికారులకు అవసరం ఉన్న సమాచారాన్ని ప్రజలు అందిచాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ భోగేశ్వర్, ఆర్‌ఐ రవితేజ, వార్డు అధికారి వినోద్, టీం సభ్యులు అంజనేయలు, అంజప్ప, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



కుటుంబ సర్వేను నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ తదితరులు

గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

మాగనూర్: మహాలక్ష్మి పథకం మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందని మండల కాంగ్రెస్ నాయకులు కృష్ణ అన్నారు. గురువారం మండలంలోని అమ్మపల్లిలో లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించి ఆరు గ్యారంటీలలో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ. 500గ్యాస్ సిలిండర్ అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికూమార్, అంగన్‌వాడీ టీచర్ మమత, గ్రామస్తులు శ్రీనివాసులు, ఎర్ర తిమ్మన్న, బలగారి శ్రీను, ఆది, పెద్ద తిమ్మన్న, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.



ప్రొసీడింగ్ పత్రాలను అందిస్తున్న నాయికులు

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

అమరచింత: సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామాల్లో నేరాలను నియంత్రించే అవకాశం ఉందని ఎస్‌ఐ సురేష్ తెలిపారు. మండలంలోని మిట్టనందిమళ్లలో సీసీ కెమెరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ వంద మంది పోలీసులు చేసే పనిని ఒక్క సీసీ కెమెరా చేస్తుందన్నారు. గ్రామ ప్రజలందరూ ఆర్థికంగా సహకరించి వచ్చిన డబ్బులతో గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే, వాటి పనితీరును పోలీస్ స్టేషన్ నుంచి మానిటరింగ్ చేస్తూ నేరాలు నియంత్రిస్తామన్నారు. దాతలు ముందుకొచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సర్వారెడ్డి, వెంకటన్నతో పాటు పలువురు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ సురేష్

బురదమయంగా రహదారి

మాగనూర్: మండల పరిధిలోని తళంకేరి ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే దారి బురద మయంగా మారడంతో నిత్యం నరకంగా మారిందని తల్లిదండ్రులు వాపోతున్నారు. దీంతో పాఠశాలకు చేరుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



బురద మయంగా మారిన తళంకేరి రోడ్డు

అధ్వానంగా కోయిల్‌సాగర్ రోడ్డు

మరికల్: లాల్‌కోట చౌరస్తానుంచి కోయిల్‌సాగర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు అధ్వానంగా మారింది. ఈ రోడ్డు పక్క నుంచే కోయిల్‌సాగర్ కుడి కాల్వ ఉండటంతో పూసల్‌పహాడ్, కొండ్రానిపల్లి, గోటూర్ శివారుల్లో కుడి కాల్వ తూముల నుంచి వచ్చే సాగునీరు రోడ్డుపై నుంచి పొలాల్లోకి పారడంతో గుంతలు ఏర్పడ్డాయి. వాహనదారులు ఆ గుంతలో పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. కుడి కాల్వ తూముల నుంచి నీళ్లు వచ్చే దగ్గర రోడ్డుపై వంతెనలు నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు, వివిధ గ్రామాల ప్రజలు కోతున్నారు.

